

మారుతి ఆస్పత్రిలో ' ఈ-ఐసియు' ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ చెన్నై అపోలో ఆసుపత్రి భాగస్వామ్యంతో తిరుపతిలోని శ్రీ మారుతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ-ఐసీయూను టీటీడీ అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి ప్రారంభించారు. స్థానిక బ్లిస్ హోటల్లో బుధవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక నైపుణ్యత గల ఈ - ఐసీయూ ను మారుతి హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దీని ద్వారా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అత్యాధునిక క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. రోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అపోలో క్రిటికల్ కేర్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణన్, శ్రీ మారుతీ హాస్పిటల్ అధినేత డాక్టర్ మారుతీ కృష్ణ మాట్లాడుతూ అపోలో ఆసుపత్రి సహకారంతో ఈ-స్మార్ట్ టెక్నాలజీ ద్వారా తమ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ సేవలను మెరుగుపరచడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రవి పి.మహాజన్, డాక్టర్లు చంద్రశేఖర్ రెడ్డి, తేజరావు, నరసింహులు, సిద్ధార్థ, మహేష్ కుమార్ పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో...

స్త్రీల స్వీయ చరిత్రలు చదవాలి

ప్రజాశక్తి - క్యాంపస్

మహిళల జీవిత చరిత్రలు చదివితే వారి సాధక బాధలు తెలుస్తాయని వక్తలు పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో పోపూరి వెంకట సుబ్బారావు స్మారక సదస్సు బుధవారం సావేరి అతిథి గహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కవి, రచయిత పోపూరి లలిత కుమారి వోల్గా మాట్లాడుతూ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంతో 1990 నుండి ఇప్పటి వరకు తనకున్న జ్ఞాపకాలను, వారి తండ్రి శ్రీ పోపూరి వేంకట సుబ్బారావు విశ్వవిద్యాలయం స్థాపనలో ఆయనకు కలిగిన మధురస్మృతులను పంచుకున్నారు. స్త్రీ విద్య ఉపయోగం, స్త్రీలు విద్యను అభ్యసించడం వలన కలిగే ప్రయోజనాలను క్షుణ్ణంగా విశదీకరించారు. స్త్రీల స్వీయ చరిత్రలు చదివితే వారి సాధక బాధలు అర్థమవుతాయన్నారు. ఆడవారి వేదనలను, బాధలను, తమను తాము ఆవిష్కరించుకునే తీరును స్త్రీల జీవితచరిత్రలు తెలియజేస్తాయన్నారు. సామాజికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా మహిళలు ఏవిధంగా పైచేయిని సాధిస్తూ ఉన్నారో తెలుస్తుందన్నారు. స్త్రీలు ఎంత ధైర్యంగా తమను తాము ఆవిష్కరించుకుంటున్నారో పేర్కొన్నారు. సదస్సు సంచాలకులు డా. డి.యువశ్రీ మాట్లాడుతూ సదస్సు ఉద్దేశాన్ని తెలుపుతూ సమాజంలో వివిధ రంగాల్లో సేవ చేసిన సాహితీవేత్తల సేవల గురించి తెలియజేయడమే ఈ స్వీయచరిత్రల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ విశ్వ విద్యాలయాల్లోని విద్యార్థులకు 'స్త్రీకి సామాజిక భద్రత ఎలా ఇవ్వొచ్చు' అనే ప్రధాన ఇతివృత్తంగా నిర్వహించిన పోటీల్లో జి.వాణి పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం మొదటి బహుమతి 5వేలు అందుకున్నారు. బిఎస్ గీతాంజలి రెండో బహుమతి 3వేలు, బికె బాలకృష్ణ ఎస్వీయూ విద్యార్థి మూడో బహుమతి రెండువేలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, డా. వై. సుభాషిణి, డా. బి.లక్ష్మీప్రియ, రచయిత్రి వి. ప్రతిమ, ఆచార్య కాత్యాయని విద్మహే పాల్గొన్నారు.

ఆధిపత్యం కోసమేనా...!

'హిజ్రాల' లీడర్ హాసిని హత్య
గతంలోనూ రెండుసార్లు దాడి
కన్నీరుమున్నీరైన హిజ్రాలు
'మంగళం'లో పూర్తయిన అంత్యక్రియలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ, తిరుపతి (మంగళం)

ఫైల్‌ఫోటో

హిజ్రాల అసోసియేషన్లో ఆధిపత్యం కోసమే హాసిని హత్యకు గురైందని చర్చ నడుస్తోంది. ఉమ్మడి తెలుగురాష్ట్రంలో హాసిని ఎదుగుదల చూసి ఓర్వలేక కొంత మంది ప్రత్యర్థులు కక్ష కట్టారని, ఎలాగైనా అడ్డు తొలగించాలని పథకం ప్రకారమే హత్య చేసినట్లు ఆమె అనుచరం వర్గం ఆరోపిస్తోంది. ఇందుకు గతంలో రెండుసార్లు ఆమెపై జరిగిన దాడే నిదర్శనం. హాసిని హత్య రాయలసీమలోని హిజ్రాలను శోకసముద్రంలో ముంచేసింది.

హాసిని చురుకైన, తెలువైన వ్యక్తి. హిజ్రాలకు సమాజంలో గుర్తింపు తీసుకొచ్చేందుకు, ఎదుట వ్యక్తులు తక్కువ భావంతో చూస్తున్న సమయంలో, ఉపాధి అవకాశాలు కూడా దుర్లభమైన పరిస్థితుల్లో ప్రతి హిజ్రా తమ సొంత కాళ్లపై తాము నిలబడుకుని, ఎవరిపై ఆధారపడకుండా జీవనం సాగించాలని తలిచింది. తిరుపతి కేంద్రంగా అనేక మంది హిజ్రాలను పోగు చేసి, మంగళం ప్రాంతంలో వారికంటూ ప్రత్యేకంగా ఓ వసతిగృహాన్ని ఏర్పాటు చేసింది. హిజ్రాల అసోసియేషన్‌ను ఏర్పాటు చేసి, చదువుకున్న అనేక మంది హిజ్రాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేసింది. చదువు రాని, ఎలాంటి ఆధారం లేని వారికి అన్నీ తానై పలువురు దాతల సహాయంతో వారి జీవితాలకు ఓ ఆసరాగా నిలిచింది. సుమారు మూడు దశాబ్దాలకు పైగా తిరుపతి, నెల్లూరు, అనంతపురం, చుట్టుపక్కల జిల్లాల హిజ్రాలకు పెద్దదిక్కుగా నిలిచింది. తిరుపతి నగరం నుంచి జిల్లా, రాష్ట్రం, దక్షిణాది రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో అసోసియేషన్ నాయకురాలి స్థానానికి ఎదిగింది. ప్రతి నెలా దేశంలోని ఏదో ఒక రాష్ట్రంలో జరిగే హిజ్రాల సమావేశానికి క్రమం తప్పకుండా వెళ్ళుతూ హిజ్రాల సమస్యలు, వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే చర్చించేవారు. తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం కావడంతో ఇక్కడికి నిత్యం వేలాది మంది యాత్రికులు వస్తుంటారు. ఇక్కడ ఇతర ప్రాంతాల్లో లాగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనకూడకుదని హుకుంజారీ చేసి, తన వారిని సత్ప్రవర్తనగా ఉండేలా మలిచింది. ఆమె పోరాట ఫలితంగా ప్రణాళిక బద్ధమైన పద్ధతుల ద్వారా నగరంలోని హిజ్రాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనగలిగారు. ఈ నేపథ్యంలో ఆమె కృషి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించింది. నెల్లూరు కేంద్రంగా కొంత మంది మగవాళ్లే ఉద్దేశపూర్వకంగా హిజ్రాలమని చెప్పుకుంటూ ప్రజల వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేసేవారు, కొంత మంది హిజ్రాలను సైతం తమవైపుకు తిప్పుకుని, వారి ద్వారా దందాలు చేసేవారు. దీన్ని ఆమె ప్రతిఘటించడంతో గతంలో ఒకసారి ఆమెపై దామినేడు సమీపంలో దాడికి దిగారు. అయినా ఆమె వెరవకుండా అసోసియేషన్‌ను ముందుకు తీసుకెళ్లేది. ఆమె ఎదుగుదలను ఓర్వలేక కొంత మంది ఈర్ష్య పెంచుకున్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలో సైతం హాసిని కార్యక్రమాలు విస్తృతం చేయడంతో అక్కడి వారు ఈమెపై మరింత కక్ష పెంచుకున్నారు. ఆధిపత్యం కోసం అనేక ప్రయత్నాలు చేశారు. గతంలో ఓ సారి నెల్లూరులోని హిజ్రాల కాలనీలో ఆమెపై దాడికి దిగారు. అనుచరులు పెద్ద ఎత్తున గుమిగూడి ఎదుర్కోవడంతో పారిపోయారు. తాజాగా మంగళవారం రాత్రి నెల్లూరు సమీపంలోని ఓ గుడిలో పూజ కోసం వెళ్లిన ఆమెపై నిఘా ఉంచి, వెంటబడి, అదును చూసి కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో విచక్షణరహితంగా దాడి చేసి హత్య చేశారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హిజ్రాలు ఆయా ప్రాంతాల్లో హాసినిని హత్య చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆందోళనకు దిగారు. హాసిని హత్యకు సొంత వారే ఉప్పందించి ఉండవచ్చని ఆమె అనుచరులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు దీనిపై పూర్తి విచరణ జరిపి, న్యాయం చేయాలని హిజ్రాలు కోరుతున్నారు.

మంగళంలో ముగిసిన హాసిని అంత్యక్రియలు

మంగళవారం నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం, టపాతోపు వద్ద హిజ్రా లీడర్ హాసినిని అతి దారుణంగా హత్య చేశారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన హిజ్రాల ముఖ్య లీడర్ గా ఎదుగుతున్న హాసినిని హత్య చేశారని తెలియడంతో హిజ్రాలు వందలాదిగా నెల్లూరు అపోలో ఆసుపత్రికి చేరుకున్నారు. నెల్లూరు ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం తిరుపతి జిల్లా మంగళం పరిధిలోని మంగళం గ్రామపంచాయతీ నారా చంద్రబాబునాయుడు కాలనీకి తీసుకొచ్చారు. అశ్రునయనాల మధ్య హాసిని అంత్యక్రియలు మంగళం స్మశాన వాటికలో ముగిసాయి. రాయలసీమ టైగర్ ఇక నువ్వు లేవు అని నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని హిజ్రాలు కన్నీరు మున్నీరుగా విలపించారు.హత్య ఘటనపై నెల్లూరు జిల్లా కొడవలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తిరుచానూరు పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షించారు. హాసిని మతదేహానికి మంగళం పంచాయతీ టీడీపీ నాయకులు సురేష్ నాయుడు, భాస్కర్ రెడ్డి, జనసేన నాయకులు సాయి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నారావారిపల్లికి చంద్రబాబు కుటుంబం

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి)

మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియల ఏర్పాట్లు నారావారిపల్లెలో నిర్వహిస్తున్నారు. బుధవారం సాయంత్రమే చంద్రబాబు కుటుంబం నారావారిపల్లికి చేరుకుంది. బుధవారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పి సుబ్బరాయుడు ఇతర జిల్లా ఉన్నతా అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రితో పాటుగా కొంత మంది మంత్రులు, ఎమ్మెల్యేలు రానుండడంతో భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేసినట్లు మంత్రికి వివరించారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే పులివర్తి నాని మండల నాయకులను ఆదేశించారు. వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికతో తుఫాను ప్రభావం ఉన్నందున జర్మన్ టెంట్లు ఏర్పాటు చేశారు.

చురుగ్గా నారా రామ్మూర్తి కర్మక్రియల ఏర్పాట్లు

బుధవారం సాయంత్రం 6.35 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సాదర స్వాగతం లభించింది. టీటీడీ ఈవో శ్యామల రావు, జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ , ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ సివి ఎస్వో శ్రీధర్, అదనపు ఈఓ సి.హెచ్ వెంకయ్య చౌదరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, తిరుపతి, నగరి ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, కోనేటి ఆదిమూలం, ఆరని శ్రీనివాసులు, భాను ప్రకాష్, ఎంఎల్‌ఏ థామస్, ఎంఎల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారా లోకేష్ ఉన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయం నుండి నారావారి పల్లెకు రోడ్డు మార్గాన బయల్దేరి వెళ్లారు.

పనులు చేయకనే 'గుత్తేదారు' చేతివాటం
ఇంజినీరింగ్ అధికారులకు 'అక్షింతలు'
గాలిలో తిరుమల ఘాట్‌రోడ్డు శుభ్రత

శ్రీనివాసా.. ఏమిటీ ఈ లీల..!

తిరుపతివాస.. శ్రీనివాసా.. ఏమిటయ్యా... ఈ లీల...! ఉన్నది లేనట్టు... లేనిది ఉన్నట్లు చేయడంలో ఆయనకు ఆయనే సాటి. కోట్లాది మంది భక్తులకు ఆరాధ్యుడుగా, ముడుపుల పేరుతో హుండీద్వారా ఖజానా నింపుకోవడం ఆయనకు సర్వసాధారణం. అలాంటి ఆధ్యాత్మిక క్షేత్రంలో పనులు చేయకున్నా చేసినట్లు, అధికార బలాన్ని ఉపయోగించి ఓ గుత్తేదారుడు భక్తుల సొమ్మును అప్పనంగా దోచేస్తూ, శ్రీవారి లీలలనే మైమరిపిస్తున్నారు. అధికారుల ఆదేశాలను సైతం భేఖాతరు చేస్తూ..పనులు చేయమంటే బెదిరింపులకు దిగుతూ... ఏకంగా ఇంజనీరింగ్ విభాగంపైనే రాజకీయ ఒత్తిళ్లకు దిగుతూ, తన జోలికొస్తే ఖబడ్దారు అంటూ శాసిస్తుండడం గమనార్హం.

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి అంటే కోట్లాది మందికి ఆరాధ్య దైవం. నిత్యం లక్షలాది మంది దేశ విదేశాల నుంచి తిరుపతి, తిరుమలకు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతి రోజూ లక్ష మంది తిరుపతి నుంచి తిరుమలకు అలిపిరి కాలిబాట, శ్రీనివాసమంగాపురం శ్రీవారిమెట్టు మార్గం ద్వారా కాలినడకన తిరుమలకు చేరుకుంటారు. తిరుమల ఘాట్ రోడ్డులపై వాహనాల ద్వారా అధికబాగంగా తిరుమలకు చేరుకుంటారు. నడకదారులు, ఘాట్‌రోడ్లను నిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకు టిటిడి టెండర్ల ద్వారా పనులను కాంట్రాక్టర్‌కు అప్పగిస్తారు. గతంలో టిటిడి హెల్త్ విభాగం ఈ పనులను పరివేక్షించేది. దశాబ్దకాలంగా గత టిడిపి హయాం నుంచి ఆ బాధ్యతలను టిటిడి ఇంజనీరింగ్ విభాగానికి అప్పగించారు. అప్పటి నుంచి ఒకే గుత్తేదారుడు అతితక్కువకు టెండర్ కోడ్ చేస్తూ పనులు చేజిక్కించుకోవడం, అరాకొరగా పనులు చేస్తూ టిటిడి నిధులను దోచేయడమే పనిగా పెట్టుకున్నారు. సాధారణంగా మొదటి ఘాట్‌రోడ్డులో చెత్తాచెదారం శుభ్రపరిచేందుకు 50 లక్షలు, రెండో ఘాట్‌రోడ్డుకు 50 లక్షలు, అలిపిరి కాలిబాట, శ్రీవారిమెట్టు కాలిబాటకు ఒక్కోక్కటికి 15 లక్షల చొప్పున ఏడాదికి కోటి 30 లక్షల రూపాయులు టిటిడి కేటాయిస్తుంది. ఆ సొమ్ముతో గుత్తేదారుడు సాధారణంగా ఒక్కో ఘాట్ రోడ్డులో సుమారు 10 మందికి తక్కువకాకుండా, కాలిబాటల్లో రెండు మార్గలకు కలిసి 15 మంది సిబ్బంది చొప్పున

పనిలో ఉంచి, ఆయా మార్గాలు శుభ్రం చేయాల్సి ఉంది. ఆయా ప్రాంతాల్లో మరుగుదొడ్లు నిత్యం శుభ్రంగా ఉంచుతూ, అందుకు అవసరమైన ఫినాయిల్, యాసిడ్, చీపుర్లు వంటి పరికరాలను అందించాల్సి ఉంది. దీనికి అదనంగా పిట్టగొడల్లో చిన్న చిన్న మరమత్తులు, సూచికబోర్డుల మరమత్తు పనులు కూడా చేయాల్సి ఉంది. కానీ ప్రస్తుతం పనులు చేస్తున్న గుత్తేదారుడు అన్ని మార్గాలకు కలిపి పట్టుమని పది మందిని కూడా కేటాయించకుండా తూతూ మంత్రంగా పనులు కానిచ్చేస్తున్నారు. సిబ్బందికి సైతం రోజుకు 300 నుంచి 400 రూపాయలు మాత్రమే 'కూలిగా' ఇస్తున్నారు. నిత్యం ప్రమాదకర ప్రాంతాల్లో పనులు చేసే కార్మికులకు కనీసం ఈపిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించడం లేదు. పైగా మరమత్తు పనులు చేస్తే ఒట్టు. దీంతో ఘాట్‌రోడ్డులో, కాలిబాట మార్గాలు అస్థవ్యసంగా ఉన్నాయి. దీన్నిపై టిటిడి ఉన్నతాధికారులు పదే పదే ఇంజనీరింగ్ అధికారులను తరుచూ మందలిస్తూనే ఉన్నారు. ఇంజనీర్లు అనేక సార్లు గుత్తేదారుడిని హెచ్చరించిన పట్టించుకోవడం లేదు. తీరు మార్చుకోకపోతే బ్లాక్ లిస్టులో పెడతామని నోటీసు ఇచ్చినా స్పందన లేదు. పైగా స్థానిక ప్రజాప్రతినిధి ద్వారా అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. కాంట్రాక్టరు మనవాడు, ఆయన్ని ఇబ్బంది పెట్టకండి.. పనులు ఏదో ఒక రూపంలో చేయించుకోండి అంటూ ఆ ప్రజాప్రతినిధి అధికారులకు ఉచిత సలహా ఇస్తున్నారు. ఇదే సాకుతో గుత్తేదారుడు తాను అధికార పార్టీకి చెందిన వ్యక్తినని, తనను ఏమీ చేయలేరని, తన జోలికి వస్తే మీ అంతు చూస్తానంటూ ఏకంగా ఇంజనీరింగ్ విభాగంలో సాక్షాత్తు ఇంజనీరింగ్ అధికారుల ఎదుటే కుర్చోని బెదిరించడం కొసమెరుపు. రహదారులు అపరిశుభ్రతపై ఓ పక్క టిటిడి ఉన్నతాధికారులు ఇంజనీర్లపై ఒత్తిడి తెస్తున్నారు. మరో పక్క అధికార పార్టీ అండతో గుత్తేదారుడు పనులు చేయకుండా అధికారులను బెదిరిస్తున్నారు. ముందుకెళ్లితే గొయ్యి... వెనకకు వెళ్లితే నుయ్యి అన్న చందాన ఇంజనీరింగ్ అధికారుల పరిస్థితి ఉండడం గమనార్హం. అందరి సమస్యలను తీర్చే ఆ శ్రీనివాసుడే ఈ సమస్యకు ప రి ష్కా ం ం చూపాలి...!

ఘాట్‌లో చెత్తాచెదారం

మత్స్యకారులు సురక్షితం : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మత్సకారుల బోటును రక్షించిన తీరు

సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులను సురక్షితంగా కాపాడి కష్ణపట్నం పోర్ట్‌కు చేర్చామని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాయుగుండం బలపడి తుఫాన్ తీవ్రతరం అవుతుందని, ఈ ప్రభావం వలన ఈ నెల 26 నుండి 28 వరకు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ముందస్తుగా మత్స్యకారులను సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది. అయినప్పటికీ నెల్లూరు జిల్లాకు చెందిన తొమ్మిది(9)మంది మత్స్యకారులు మెకనైజెడ్ బోట్‌లో వెళ్లారు. తిరుపతి తీరం వాకాడు మండలంలోని వడపాలెం, వై.టి.కుప్పానికి సముద్రంలో 14 కిలో మీటర్ల దూరంలో బోట్ ఇంజను పాడైపోవడంతో బోట్ లో ఉన్న జాలర్ల నుండి అందిన సమాచారం మేరకు మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ సత్వరమే స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సంప్రదించి సంబంధిత నేవీ, కోస్ట్ గార్డ్ అధికారులు వెంటనే పెద్ద పడవల సహాయముతో దుగ్గరాజపట్నం వద్ద చిక్కుకుపోయిన ఐఎన్‌డిటిఎన్ 02 ఎంఎం 2588 బోట్‌తో పాటు బోగోలు మండలం పాతపాలెం, చెన్నరాయునిపాలెం గ్రామాలకు చెందిన మత్స్యకారులను సురక్షితంగా బుధవారం ఉదయం 10 గంటలకు కష్ణపట్నం చేర్చారు. ఈ సందర్భంగా సదరు మత్స్యకారులు వెంటనే స్పందించి తమను కాపాడిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్‌కు యంత్రాంగానికి కతజ్ఞతలు తెలిపారు. రెస్క్యూ చేయబడిన మత్స్యకారుల వీరే:సీహెచ్.రమేష్, కె. ఏడుకొండలు, కె.చిట్టిబాబు, కె.తిరుపతి, వి.హరి బాబు .వై.అరవండి, కె.వెంకట రమణయ్య, సి.హెచ్ శివాజీ, ఎ.తిరుపతి.

కంట్రోల్ రూమ్ నంబర్ 0877 2256766

తుపాను వల్ల ప్రజలకు సహాయ చర్యలు అందించేందుకు వీలుగా నగరపాలక సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంట్రోల్ రూము నందు 24 గంటలు నగరపాలక సంస్థ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తుఫాను వలన ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూము నంబర్ 0877 2256766 ను సంప్రదించాలని అన్నారు. రెండు రోజుల పాటు వర్షాలు ఎక్కువగా కురవనున్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎటువంటి సహాయక చర్యలకైనా కంట్రోల్ రూము ను సంప్రదించాలని కోరారు.

ఆధ్యాత్మిక పార్కు పునరుద్ధరణకు కసరత్తు
ఈసారి బోర్డులో చర్చించనున్న టిటిడి?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఫైల్‌ఫోటో

పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న అవిలాల చెరువును ఆధ్యాత్మిక థీమ్ పార్కుగా తీర్చిదిద్దాలని గతంలో టిటిడి నిర్ణయించింది. అప్పటి ఈవో సాంబశివరావు ఆధ్వర్యంలో 80 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసి యుద్ధప్రాతిపదికన 125 ఎకరాల చెరువు మరమ్మతును చేపట్టారు. ఇందులో చెరువుకు చుట్టుపక్కల వెదురు బొంగులతో ప్రహరీ ఏర్పాటు చేసి నాలుగు ముఖద్వారాల్లో ఆర్చిలను నిర్మించి ఆధ్యాత్మిక పార్కుగా అభివృద్ధి చేయాలని తలిచారు. గతంలో అప్పటి ప్రతిపక్షమైన వైసిపి చెరువులో ఎలా నిర్మాణాలు చేపడతారని సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. దీంతో కొంత ఆటంకం కలిగినప్పటికీ అన్యాక్రాంతం కాకుండా టిటిడి చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని కోర్టుకు వివరించడంతో సుప్రీం సైతం టిటిడి పక్షానే తీర్పునిచ్చింది. అయితే వైసిపి అధికారంలో ఉన్నపుడు ఆ ప్రాజెక్టుకు మంగళం పాడింది. దీంతో ముళ్లకంచెలు, పిచ్చిమొక్కలతో నిండిపోయింది. ప్రస్తుతం టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో మళ్లీ ఆ పార్కు అన్యాక్రాంతం కాకుండా ఆధ్యాత్మిక థీమ్ పార్కు పునర్నిర్మాణం చేపట్టాలని టిటిడి తలుస్తోంది. టిటిడి నూతన బోర్డులో రెండో సమావేశంలో థీమ్‌పార్కు అభివృద్ధిపై చర్చించే అవకాశం ఉంది. తిరుమలకు భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో గదులు, దర్శనాలు కల్పించలేకపోవడంతో ఒకరోజైనా భక్తులు తిరుపతి, రూరల్ పరిధిలో ఆధ్యాత్మికత కేంద్రాలను అభివృద్ధి చేయడం ద్వారా రద్దీని కొంతమేర తగ్గించే అవకాశం ఉందన్నది టిటిడి యోచన. ఈ నేపథ్యంలోనే అవిలాల చెరువు వద్ద అభివృద్ధి చేయనున్న థీమ్ పార్కులో వాకింగ్ ట్రాక్, సైక్లింగ్, బోటింగ్, లేజర్ లైటింగ్‌తో పాటు రకరకాల పూల మొక్కలతో ఆహ్లాదకరంగా, ఆధ్యాత్మికతతో కూడిన గోవింద నామ స్మరణ వినిపించనుంది. వచ్చే బోర్డులో ఈ విషయమై నిర్ణయించి, నిధులు కేటాయించే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది.

'థీమ్' పై 'థింక్'

'విద్యార్థుల అక్షరసత్య ప్రోత్సాహం' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: నారాయణవనం మండల పరిధిలోని పాలమంగళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలమంగళం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎ గోపి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర అభ్యసనం పై అభిరుచి పెంపొందించు కోవడంలో భాగంగా రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యంత మార్కులు సాధనకు తానే స్వయంగా సోషల్ స్టడీ మెటీరి యల్ (విద్యార్థుల అక్షరసత్య ప్రోత్సాహం' పేరుతో పుస్తకం రూపొందించారు. దీన్ని కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా పుస్తకావిష్కరణ చేశారు. ఉపాధ్యాయుడు గోపిని కలెక్టర్ అభినంది స్తూ భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేసి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అనంతరం పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు డి మనోహరమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందించారు. అనంతరం వారిని సత్కరిస్తూ విద్యార్థి విద్యార్థులకు అందిస్తామని వారికి అభినందనలు తెలిపారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ ఆధ్వర్యంలో పేదలకు బుధవారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. పొనకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొనకా మల్లికార్జునరెడ్డి దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతినెలా పేదలకు సరకులు అందిస్తున్నా మన్నారు. సేవా కార్యక్రమాలకు దాతలు చేయూత అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, రాము, కెఆర్ఎం, ప్రభాకర్, పెంచలయ్య , నాగరాజు , కృష్ణారెడ్డి, మునిప్రసాద్ , సతీష్ పాల్గొన్నారు.

చంద్రయ్యకు సత్కారం

గరికపాటి చంద్రయ్యను సత్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ కాపునాడు అధ్యక్షుడు గరికపాటి చంద్రయ్యను స్థానిక శ్రీహరి కల్యాణ మండపంలో ఆ సామాజిక వర్గ నేతలు బుధవారం ఘనంగా సత్క రించారు. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ హాజరై ప్రసంగించారు. కాపుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గరికపాటి రమేష్ బాబు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధికి విరాళం


విరాళం చెక్కు అందిస్తున్న స్కౌట్ విద్యార్థులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు సీఎం సహాయ నిధికి రూ.35 వేలు విరాళంగా అందించారు. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో బుధవారం ముక్కంటిశుని దర్శనార్థం విచ్చేసిన కమిషనర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ముఖ్య కమిషనరు విజయరామరాజుకు అందించారు. వరదలు, ఇతర సహాయ కార్యక్రమాలకు వినియోగించే ముఖ్యమంత్రి సహాయనిధికి బాలికల ఉన్నత పాఠశాల, బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలకు చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పట్టణంలో ఇంటింటికి వెళ్లి రూ.35 వేలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కుమార్, తిరుపతి, పుత్తూరు ఉప విద్యా శాఖాధికారులు బాలాజీ, ప్రభాకర్ రాజు, ఎంఈఓ భువనేశ్వరి, జిల్లా స్కౌట్స్ కమిషనర్లు టి రమేష్ బాబు, ఎంఎం రెడ్డి, యూత్ ఛైర్మన్ ఎస్‌కె అజారుద్దీన్ పాల్గొన్నారు.

దుకాణ యజమానికి పరామర్శ

కెవిఎల్ టెక్స్‌టైల్స్ యజమానిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు కార్వేటినగరం రోడ్డులో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కి గురైన కెవి టెక్స్‌టైల్స్ షాపును ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ బుధవారం పరిశీలించి యజమాని వెంకటేష్‌ని పరామర్శించారు. ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెవి టెక్స్‌టైల్స్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కి గురవడం ఊహించని పరిణామం అన్నారు. ఈ ఘటన వివరాలను రాష్ట్ర సీఎం చంద్రబాబుకు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి భరోసా కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, మాజీ వైస్ ఛైర్మన్ ఆనంద్, వెంకటేష్, విక్కీ రాయల్, లక్ష్మణ్, మురళి, కరుణాకర్ యాదవ్, బొబ్బిలి, వార్తల రజిని పాల్గొన్నారు.

పీజీ పరీక్షలు రోజు మార్చి రోజు నిర్వహించాలి :ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో పీజీ విద్యార్థులకు డిసెంబర్‌లో నిర్వహిస్తున్న మూడవ సెమిస్టర్ పరీక్షలను రోజు మార్చి రోజు నిర్వహించి ఆ పరీక్షల నిర్వహణకు పరిశోధక విద్యార్థుల్ని వినియో గించుకొని ఆర్థికంగా తోడ్పడా లని అకాడమిక్ ఎగ్జామినేషన్ డీన్ ఆచార్య కిషోర్, సిఈ దామ్లా నాయక్ లకు ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలు రోజు మార్చి రోజు నిర్వహించడం వల్ల చదువుకోడానికి వీలుగా ఉంటుందని విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, రవి ఆఫీస్ బేరర్స్ అశోక్, నరేంద్ర, వినోద్, నాయకులు వీరేష్, కిరణ్‌లు పాల్గొన్నారు.

హద్దు దాటితే కఠిన చర్యలు: సిఐ

ప్రజాశక్తి -సత్యవేడు: సత్యవేడు పోలీస్ సర్కిల్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు సిఐ మురళి నాయుడు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆమేరకు స్థానికంగా ఇసుక రవాణా చేపడుతున్న ట్రాక్టర్ యాజమానులతో సిఐ మురళి నాయుడు, ఎస్ఐ రామస్వామి బుధవారం సమావేశమయ్యారు. ఇసుక తరలింపులు సాగుతున్న పరిస్థితులను ఆరా తీశారు. స్థానికుల అవసరాల నిమిత్తం, ప్రభుత్వ భవన నిర్మాణాలకు అనుమతులతో ఇసుక తరలింపులు సాగించాలని సూచించారు. హద్దుమీరి ఎవరైనా మితిమీరి ఇసుక తరలింపు, రహస్యంగా ఇసుక డంప్ లు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు చేపట్టి వాహనాలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

రిటైర్డ్ ప్రొఫెసర్ వివిఆర్సి కృష్ణయ్యను తొలగించండి

ఎస్వీయు రిజిస్ట్రారుకు విద్యార్థి సంఘాల వినతి


వినతిపత్రం అందిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో ఐదు సంవత్సరాల న్యాయవిద్య కోర్సుకు హానరరీ డైరెక్టర్‌గా ఉన్న విశ్రాంత సీనియర్ ఆచార్యులు కృష్ణయ్యను విధుల నుండి తొలగించాలని ఎస్వీయు రిజిస్ట్రారు భూపతి నాయుడుకు విద్యార్థి సంఘాల నేతలు బుధవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజన నవ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్ నాయక్, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నీ పట్టాభిరామ్, నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుందర్ రాజు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో గత ప్రభుత్వ హయాంలో రిటైర్డ్ ప్రొఫెసర్ కృష్ణయ్యను ఫైవ్ ఇయర్స్ లా కోర్సు కు గౌరవ డైరెక్టర్‌గా నియమించినప్పటి నుండి ఇప్పటికీ తానే కొనసాగుతూ అనేక రకాల ఆరోపణలు వస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ప్రొఫెసర్లు వర్సిటీలో నియమించకూడదని జీవో జారీ చేసినా ప్రొఫెసర్ కృష్ణయ్య ఇంకా పదవిలో కొనసాగుతూ విశ్వవిద్యాలయానికి తీరని నష్టం వాటిల్లుతున్నారని. ఆయనను తక్షణమే తొలగించాలని, అర్హులకు ఆ స్థానం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నాయక్, పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన : ఆచార్య కుసుమ

ప్రజాశక్తి - క్యాంపస్ : సమాజంలోని గ్రామాలలో ప్రజలకు వివిధ రకాల సామాజిక అంశాలపై సోషియాలజీ విభాగం అధ్యాపకులు విద్యార్థుల సాయంతో పది రోజుల నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆచార్య కుసుమ అన్నారు. శ్రీ వేంకటేశ్వర విద్యాలయం సామాజిక శాస్త్ర విభాగాధిపతి ఆచార్య జానకిరామయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు క్షేత్ర పర్యటన ముగింపు భీమవరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక సమాజంలో పల్లె ప్రజలు ఏ విధంగా ఉన్నారు, ఖర్చు వివరాలపై సమగ్రంగా పూర్తి సర్వే ద్వారా వివరాలు తెలుసుకోవడం ద్వారా సామాజిక శాస్త్ర విద్యార్థులకు సమాజం పట్ల పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. భీమవరం, చిన్న రామాపురం, బి. కొంగరవారిపల్లి, మామిడిమాను గెడ్డమీద, శేషాపురం, కందులవారిపల్లి గ్రామాలలో ప్రజలు సామాజిక అంశాలను గురించి సర్వే చేయించి అంతేకాక ఆరోగ్యం, ఆదాయం, పరిశుభ్రత వంటి అంశాలు గురించిన వివరాలు సేకరించారు. గ్రామాల ప్రజలకు పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యార్థులకు లభించే పౌష్టిక ఆహారంపై విద్యార్థులు, టీచర్లకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు బానిస కావడం ఆరోగ్యమునకు జీవితాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కన్సల్టెంట్లు డాక్టర్ రమణయ్య, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ బాబు ప్రవీణ్ కుమార్, డాక్టర్ ముకుంద నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతలు..గుండెల్లో గుబులు!

- ప్రయాణికులకు తప్పని పాట్లు - నిద్రావస్థలో అధికారులు

గుంతలమయంగా మారిన తడ - శ్రీకాళహస్తి రోడ్డు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ : సమయం చాలా విలువైంది..అంతకన్నా ప్రాణం విలు వైంది.. ఎందుకంటే సమయం ఖర్చు చేసిన తర్వాత తిరిగి పొందలేము. ప్రతి ఒక్కరికీ వారి లక్ష్యాలను సాధించడానికి, వారి బాధ్యతలను నెరవేర్చడానికి సమయం కావాలి.. సమయం లేకుండా, ఇంకేమీ సాధించలేం.. అందువల్ల సమయం చాలా అవసరం..అన్నిటికంటే విలువైనది. జీవితం.. అందరికీ అవసరమైంది. సమయాన్ని సరిగా వాడుకుంటే ఇంకేదీ అవసరం లేదు. ఆ సమయం బతుకు బాటలో జీవన పయనంలో వారి జీవితం కొనసాగించాలి. ఇటీవల కురిసిన వర్షాలకు తడ - శ్రీకాళహస్తి రహదారి గుంతల మయమైంది. ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తు న్న వాహనదారులకు ఆందోళన కలిగిస్తోంది. రహదారులు బాగుంటే ప్రయాణం సాఫీగా సాగుతుంది. వర్షాకాలి రోడ్డు బాగా కంకర తేలి అధ్వాన్నంగా మారాయి. దీంతో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. గుంతలుపడి కంకర తేలి దుస్థితికి చేరిన రోడ్డు మరమ్మతుకు నోచుకోలేదు. సత్యవేడు నియోజ కవర్గం లో శ్రీ సిటీ లో పరిశ్రమలు ఉన్నాయి. బతుకుతెరువు కోసం ఆ పరిశ్రమలలో కార్మికులుగా జీవనం సాగిస్తున్న యువకులు ద్విచక్ర వాహనంపై విధులకు వెళ్లి వస్తుంటారు. రాత్రి సమయంలో ఈ రోడ్డు మీదుగా వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని ప్రజలు, ప్రయాణికులు వాపోతున్నారు. ఇతర ప్రాంతాల నుండి శ్రీ సిటీకి అధిక సంఖ్యలో భారీ వాహనాలు రకరకాల సామగ్రి వచ్చి వెళుతుంటాయి. పరిశ్రమలో తయారైన వివిధ రకాల సామగ్రి తడ నుండి శ్రీకాళహస్తి మీదుగా బెంగళూరు వైపు వెళ్లే వాహనాల సంఖ్య అధికమైంది. పరిశ్రమలకి ముడిసరుకు తోపాటు వారు తయారుచేసే పలు రకాల వస్తువులు భారీ వాహనాల్లో అధికలోడ్‌తో వెళుతుంటాయి. భారీ వాహనాల రాకపోకలతో రోడ్డు ధ్వంసమైంది. రోడ్డు గుంతలమయం కావడంతో ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ పరిశ్రమలకు కార్మికులు తీసుకెళ్లే ప్రైవేటు బస్సులు షిఫ్ట్ ప్రకారం కార్మికులతో ప్రయాణిస్తుంటాయి. కార్మికులతో వెళ్లే బస్సు ప్రయాణం కార్మికులకు ఆందోళన కలిగిస్తోంది. ద్విచక్ర వాహనం, కారు ఎక్కువ సంఖ్యలో ప్రయాణిస్తున్నాయి. నిత్యం ఈ రహదారి మీదుగా వందలాది మంది వాహన దారులు వెళుతుంటారు. రోడ్డుపై గుంతలు తప్పించే ప్రయత్నంలో చాలామంది ప్రమాదాల బారిన పడుతున్నారు. మరికొందరు ప్రాణాలు సైతం పోగొట్టుకున్న సందర్భాలు, సంఘటనలు చోటు చేసుకున్నాయి. అయినా అధికారుల్లో చలనం లేదు. వాహన చోదకుల భద్రత తమకేమి పట్టదు అన్నట్లు రోడ్డు భవనాల శాఖ వారు వ్యవహ రిస్తూ రోడ్డు మరమ్మతులు పట్టించు కోవడంలేదని ప్రయాణికులు, కార్మికులు ప్రమాదాలకు గురి కాకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంతలు

1న సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : డిసెంబర్ 1వ తేదీ సత్యవేడులో నిర్వహించనున్న సిపిఎం జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని సిపిఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ పేర్కొన్నారు. గూడూరు సిపిఎం కార్యాలయంలో వారు మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడికి భారంగా ఉన్న విద్యుత్ ట్రూ అఫ్ ఛార్జీలు రద్దు చేయాలని తెలిపారు. నిత్యావసర ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించా లన్నారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్న జమిలీ ఎన్నికలు వెంటనే రద్దు చేయా లన్నారు. పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీనివాసులు, సురేష్, బివి రమణయ్య, అడపాల ప్రసాద్, సీనియర్ నాయకులు పామంజి మణి, టి రామిరెడ్డి , పాల్గొన్నారు.

బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే నేరం: జడ్జి

మాట్లాడుతున్న జడ్జి గిరిజాకుమారి

ప్రజాశక్తి -వెంకటగిరి: న్యాయ వాదులు అద్దంకి గాంధీ నాయుడు, గిరిజా కుమారి, రాజారావు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సును వెంకటగిరిలో బుధవారం నిర్వహిం చారు. ఈ సదస్సులో జడ్జిలు మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాలికకు 18 ఏళ్లు నిండాలని, బాలురకు 21 సంవత్సరాలు పూర్తి కాకుండా వారికి వివాహం చేస్తే బాల్య వివాహ నిరోధ చట్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్షరూపాయల జరిమానా విధించాల్సి వస్తుందని హెచ్చ రించారు.

పుత్తూరు టౌన్ : బాల్య వివాహాలు నేరమని వాటికి సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటారని ప్రధానోపాధ్యాయులు బాలసుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్ సూపరువైజరు సూచించారు. బుధవారం ఎస్‌బిఆర్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపరువైజర్ రోజా రమణి మాట్లాడుతూ బాల్య వివాహాల కారణంగా బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యంతో పాటు వారి అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతోందన్నారు. బాలికలు తమ లక్ష్యాలు చేరుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని సూచించారు. బాల్య వివాహాలను దూరం చేయాలంటే అమ్మాయిలు ఉన్నత విద్యనభ్యసిస్తే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తుందన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, జయలక్ష్మి, సుజాతమ్మ, లక్ష్మీదేవి , సహాయకులు, విమల, విజయలక్ష్మి, ప్రమీల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా నుంచి మృతుల ఓట్లు తొలగించాలి: సిపిఎం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: చిత్తూరు జిల్లాలో నూతనంగా ఇచ్చిన ఓటర్ల జాబితాలో దాదాపు 20వేల మంది చనిపోయిన వారు ఉన్నారని వాటిని శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించాలని బుధవారం తిరుపతి కలెక్టరేట్‌లో మూడు జిల్లాల రాజకీయ పార్టీలు, అధికారులతో అబ్జర్వర్ వినయ్ చందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ ఓటరు జాబితాలో మృతుల పేర్లు భారీగా ఉన్నాయని వాటిని తొలగించడానికి గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినా అది సాధ్యం కాదని అధికారులు చెబుతున్నారన్నారు. ఎన్నికల కమిషన్ దగ్గర ప్రత్యేక పర్మిషన్ తీసుకొని మున్సిపాలిటీ కార్పొరేషన్ లో మృతులను వారి లిస్టును తీసుకుని, రూరల్ సచివాలయం దగ్గర ఉన్న చనిపోయిన వారి లిస్ట్ తీసుకొని శాస్త్రీయంగా ఓటర్ లిస్టులో తొలగిస్తే ఓటర్ లిస్ట్ పరిపూర్ణంగా ఉంటుందన్నారు. రాతపూర్వకంగా ఈ మేరకు వినతిపత్రం అందించామన్నారు. అబ్జర్వర్ వినయ్ చందు మాట్లాడుతూ సిపిఎం చెప్పిన సమస్య చాలా న్యాయమైందని, కచ్చితంగా వాటిని తొలగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో చిత్తూరు కలెక్టర్, తిరుపతి కలెక్టర్, నెల్లూరు జిల్లా అధికారులు ఇతర రాజకీయ పార్టీల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

తిరుపతిలో హాంగ్యో ఐస్ క్రీమ్ లాంచింగ్

ప్రజాశక్తి -తిరుమల: ప్రముఖ ఐస్ క్రీమ్ బ్రాండ్ హాంగ్యో తిరుమల, తిరుపతిలో ప్రజలకు అందుబాటులో వచ్చింది. శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల చెంత నూతనంగా ప్రారంభించి మార్కెట్ లోకి తీసుకురావాలని కంపెనీ ప్రతినిధులు ఆకాక్షించారు. ఈ సందర్భంగా హాంగ్యో ఐస్ క్రీమ్ డెమో పై వైస్రాయ్ హోటల్‌లో ప్రారంభోత్సవం కార్యక్రమం కంపెనీ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ జగదీశ్ పై మాట్లాడుతూ హాంగ్యో కంపెనీ తిరుపతిలో లాంచ్ చేయడం ఆనందదాయకం అన్నారు. రూ.300 కోట్ల టర్నోవర్ కంపెనీ నడుస్తుందన్నారు. స్వామి వారి చెంత చేయడం చాలా శుభపరిణామన్నారు. హాంగ్యో తిరుపతి డిస్ట్రిబ్యూటర్ త్యాగా మాట్లాడుతూ తిరుపతిలో లాంచ్ భారీ ఎత్తున చేయడానికి సహకరించిన ప్రతి రిటైలర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ దినేష్ షేనోయ్, బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్స్ లు సంకీర్న్ పై, శ్రీనివాస్‌పై పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి: సిఐ

మాట్లాడుతున్న సిఐ కెవి సురేంద్రనాయుడు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విద్యార్థిని విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాలని అందరి పట్ల గౌరవం కలిగి ఉండాలని పుత్తూరు సిఐ కెవి సురేంద్ర నాయుడు తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం 'సామాజిక మాధ్యమం దుర్వినియోగం సైబర్ బెదిరింపులతో ఆర్థిక నేరాలు – విద్యార్థులపై ప్రభావం' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు బి చంద్రమౌళి మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే ఏ వీడియోలపై అసభ్యకరంగా మాట్లాడ కూడదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందే కొద్దీ ప్రమాదం అంతే వుంటుందని, మన ఫోన్‌కు వచ్చే అనుమానాస్పద లింకులను తెరవకూడదని వివరించారు. ఒకవేళ లింకులను తెరిస్తే బ్యాంకు అకౌంట్ లో వుండే డబ్బులు మొత్తం మాయమవుతాయని తెలిపా రు. విద్యార్థులు క్రమశిక్షణతో, అందరి పట్ల గౌరవ భావం కలిగి వుండాలని, సత్ప్రవర్తనతో మెల గాలని సూచించారు. అమ్మాయిలను దూషించ డం, యాసిడ్ దాడి వంటివి చేయకూ డదని వివరిం చారు. దీనికి జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని హెచ్చరిం చారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ హరిత మాట్లాడుతూ ఏపీకే ఫైల్‌ల పట్ల అప్రమత్తంగా వుండాలని, వాటిని తెరిస్తే డబ్బులు పోతాయని, అప్రమత్తంగా వుండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వరయ్య, వీరయ్య, ఐక్యూఏసి కోఆర్డినేటర్ సుజనా, అధ్యాపకులు శ్రీదేవి, వరలక్ష్మి, జి గంగయ్య, పి వెంకటేశన్, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లాల కుస్తీ పోటీల్లో ఛాంపియన్ షిప్ కైవసం

ప్రజాశక్తి - క్యాంపస్ : చిత్తూరు జిల్లాలోని యాదమర్రి ఉన్నత పాఠశాలలో నవంబర్ 9 నుంచి 11 వరకు 68వ అంతర్ జిల్లాల అండర్ –17 కుస్తీ పోటీల్లో శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థినులు ఎస్ అమృత, సిఈసి, ఎస్ వైష్ణవి సిఇసి, కె శారద యంపిసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్ షిప్ ని కైవసం చేసుకున్నారు. అండర్ 17, 19 బాలికల విభాగంలో గట్కా ఛాంపియన్ షిప్ పోటీలలో తిరుపతి జిల్లా రేణిగుంటలో నవంబర్ 9, 10 తేదీలలో ఏడుగురు విద్యార్థినులు పాల్గొని ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. పాల్గొన్న విద్యార్థినిలలో పి చందన ద్వితీయ సంవత్సరం సిఈసి –గోల్డ్ మేడల్, జి పల్లవి సెకండు హెచ్ఈసి–గోల్డ్ మేడల్, జె ప్రసన్న ద్వితీయ సంవత్సరం ఎంఈసి, ఎం రాత్రి మొగధారమ్మ హెచ్ఈసి గోల్డ్, సిల్వర్ మెడల్స్, పూజ, సిఈసి, తేజశ్రీ ఎంఇసి, తనూజ సిఈసి వీరిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు సి భువనేశ్వరి అభినందించి మరెన్నో క్రీడల్లో కూడా రాణించాలని అభినందించారు. వీరికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతిని ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా కార్తీక వనభోజనాలు

అన్నదానంలో పాల్గొన్న భక్తులు

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి): మండలంలోని శ్రీనివాస మంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆల యంలో బుధవారం కార్తీక వన భోజనాలు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించా రు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఆలయంలోని కల్యాణ మండపం లో స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి ఏర్పాటు చేసిన వన భోజనంలో వివిధ రకాల రుచికరమైన వంటకాలను భక్తులకు వడ్డిం చారు. శ్రీవారి వనభోజ నాలు భక్తులను విశేషం గా ఆకట్టుకుంది. ఈ కార్యక్ర మంలో జెఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవోగోపినాథ్, సూపరిం టెండెం ట్ ముని బాలకుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు కిరణ్ కుమార్ రెడ్డి, ధనశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

రొయ్యల చెరువు కాపరి మృతి

ప్రజాశక్తి -వాకాడు: రొయ్యల చెరువు వద్ద అకస్మాత్తుగా వ్యక్తి మృతి చెందిన సంఘటన చిట్టమూరు మండల పరిసర ప్రాంతమైన కోగిలి గ్రామం వద్ద బుధవారం చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యుల కథనం మేరకు..కోగిలి గ్రామం సమీపంలో రొయ్యల చెరువు వద్ద కాపలా ఉంటున్న సంజీవి (45) భార్య పూజితతో కలిసి రొయ్యల చెరువు దగ్గర కాపలా ఉంటున్నారు. వారు చిల్లకూరు మండలం కడివేడు గ్రామం గిరిజన కాలనీకి చెందిన వారని, జీవనం కోసం రొయ్యల చెరువు దగ్గర కాపలా ఉండగా సంజీవి మూడు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతుండటంతో సమీపంలోని కొత్తగుంట హాస్పిటల్‌లో చికిత్స చేయించామని, బుధవారం సాయంత్రం రొయ్యలకు దానా కలుపుతూ 3 గంటల సమయంలో మృతి చెందినట్లు తెలిపారు. వారికి ఇద్దరు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు వున్నారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ చిన్న బలరామయ్య పరిశీలించి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట హాస్పిటల్‌కు పంపారు.

రేపు జాబ్ మేళా

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యు డిగ్రీ కళాశాలలో ఈ నెల 29వ తేదీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయి మెంటు ఎక్స్ఛేంజ్, సీడ్‌ఆఫ్, డిఆర్‌డిఎ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు అల్ట్రా మెరైన్ పిగ్మెంట్స్, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, డైకిన్ ఎయిర్ కండిషనర్ కంపెనీ, తదితర కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. పదవ తరగతి , ఇంటర్మీడియట్ , ఐటిఐ , డిప్లమా , డిగ్రీ కలిగిన యువతీ యువకులు అర్హులు అని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు ఆధార్ కార్డు జిరాక్స్ , విద్యార్హత సంబంధించిన సర్టిఫికెట్స్ జిరాక్స్, బయోడేటా ఫామ్‌తో పాటు హెచ్‌టిటిపిఎస్: నైపుణ్యం.ఎపి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ లో నమోదు చేసుకొని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూకి రావాలని తెలిపారు. వివరాలకు 8639835953 మొబైల్ నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

తల్లిదండ్రుల సమావేశాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : వచ్చే నెల ఏడో తేదీన నిర్వహించనున్న మెగా పేరెంట్, టీచర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని గూడూరు తహశీల్దారు చంద్రశేఖర్ పేర్కొన్నారు. గూడూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 7వ తేదీ పేరెంట్, టీచర్ సమావేశాన్ని విజయవంతం చేయడం మనందరి బాధ్యత అని ఈ సమావేశం ద్వారా తల్లిదండ్రులకు, విద్యార్థుల పరీక్షల ప్రోగ్రెస్ కార్డులు, ఆరోగ్య సంబంధిత పరీక్షలతో కూడిన కార్డులు విద్యార్థుల తల్లిదండ్రులకు అందించాలన్నారు. పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంచడమే ముఖ్యఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో మధుసూదనరావు , ఎంఈవో సనత్‌కుమార్, ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం: వచ్చే నెల 7వ తేదీ మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయ వేలు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవచ్చే నెల 7 వతేదీ ఎంపీటీ సమావేశాలను పండుగ వాతావరణం లో నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల ప్రగతి పై చర్చిం చాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు రంగోలి, రస్సీ పోటీ లను నిర్వహించి బహుమతులు అందించాలన్నారు. మధ్యాహ్నం విద్యా ర్థులతో కలిపి తల్లిదండ్రులతో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: వచ్చే నెల 7వ తేదీ నిర్వహించనున్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కు సంబంధించిన ప్లానింగ్‌ను మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల ఎంఈఓ 2 అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దారు ఐ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో త్రివిక్రమరావు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన ప్రధాన ఉపాధ్యాయులు, సచివాలయాల సెక్రటరీలు, ఐసిడిఎస్, అంగన్‌వాడీ సూపరువైజర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చినాయుడు కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే రమణయ్య పాల్గొన్నారు.

గౌడ సంక్షేమ సంఘ కార్యాలయం ప్రారంభం

గౌడ సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి గౌడ సంక్షేమ సంఘం నూతన కార్యా లయాన్ని బుధవారం ప్రారం భించారు. ఆ సంఘం ఛైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు అత్తిరాల శ్రీరాము లు గౌడ్, లీగల్ అడ్వైజర్ ఉదయగిరి మోహన్ గౌడ్, అధ్యక్షులు తిరుకాల ఆనంద గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీకాళహస్తి గౌడ సంక్షేమ సంఘం యూత్ ప్రసిడెంట్‌గా కలత్తూరు రవికుమార్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీకాళహస్తి గౌడ సంఘం ఉపాధ్యక్షులు వాయి తోట ఈశ్వరయ్య గౌడ్, జక్కల దుర్గాప్రసాద్, త్రిపురాంజి విజయ్ కుమార్ గౌడ్, నడవటి శ్రీనివాసులు గౌడ్ పాల్గొన్నారు.

ప్రమాద బీమా వర్తింపు: టిడిపి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వంద రూపాయలు చెల్లించి టిడిపి సభ్యత్వం తీసుకుంటే కార్యకర్తలకు ఐదు లక్షల ప్రమాదబీమా వర్తిస్తుందని పుత్తూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు పేర్కొన్నారు. మున్సిపాలిటీ 22వ వార్డు ఆరేటమ్మ కాలనీలో టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జ్, జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఆర్ మాధవనాయుడు, బూత్ ఇన్‌ఛార్జ్ కన్నన్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదును బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జ్, జిల్లా టీఎన్టీయూసీ అధ్యక్షుడు ఆర్ మాధవనాయుడు, బూత్ ఇన్‌ఛార్జ్ కన్నన్, తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, పుత్తూరు మండల మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్, టీడీపీ నాయకులు గాలి గోపీనాథ్, ఈశ్వర్ యాదవ్, సుబ్రహ్మణ్యం, పద్మ, కళావతి, జమున పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని కొత్తపట్నం పంచాయతీ యమదిన్నెపాలెం గ్రామంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో బుధవారం ఓ ఇల్లు దగ్ధమైంది. గిరిజన కుటుంబానికి చెందిన ఈతి పాకల రమేష్ పూరి గుడిసె ఆకస్మికంగా షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో నిప్పంటుకుంది. ఇంట్లో ఉన్న సామాన్లు, వస్తువులు, తినుబండరాలు, దుస్తులు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామస్థులు గమనించి నీటితో మంటలను ఆర్పారు. ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో కుటుంబం కట్టు బట్టలతో బయటే ఉన్నారు. సమాచారం తెలుసుకున్న కుటుంబాన్ని అధికారులు పరామర్శించారు. సుమారు 50 వేల రూపాయలు ఆస్తి నష్టం ఉంటుందని కుటుంబసభ్యులు అంటున్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

IN THE COURT OF SUB-ORDINATE JUDGE AT TIRUTTANI
M.C.O.P. NO: 14/2024

Mr.Murali ...Petitioner

VERSUS

1. Mr.Chinna Vamsi Krishna Reddy
2. The Manager, New India Assurance Co.Ltd., ...Respondents.

Mr. Chitha Vamsi Krishna Reddy. S/o.C.Venkateswara Reddy, No:20-2-548/44, Maruthi Nagar. Korlagunta. Tirupathi Urban, Tirupathi, Chittoor District, Andhra Pradesh-517 501.

Whereas the above named petitioner Mr.Murali has made an application to this Hon'ble Court U/s.166 of M.V Act. You are hereby warned in appear in this Court in person or by a pleader duly instructed on The Sub-Ordinate Judge. Tiruttani on 20.12.2024 at 10.15am on the forenoon to show cause against the application failing which said application will be heard and determined as Ex-Parte.

J. SARAVANAN, M.A., B.L.,
Counsel for the Petitioner

IN THE COURT OF SUB-ORDINATE JUDGE AT TIRUTTANI
M.C.O.P. NO: 13/2024

Mr.Murali ...Petitioner

VERSUS

1. Mr.Chinna Vamsi Krishna Reddy
2. The Manager, New India Assurance Co.Ltd., ...Respondents

Mr. Chitha Vamsi Krishna Reddy. S/o.C.Venkateswara Reddy, No:20-2-548/44, Maruthi Nagar. Korlagunta. Tirupathi Urban, Tirupathi, Chittoor District, Andhra Pradesh - 517 501.

Whereas the above named petitioner Mr.Murali has made an application to this Hon'ble Court U/s.166 of M.V Act. You are hereby warned in appear in this Court in person or by a pleader duly instructed on The Sub-Ordinate Judge. Tiruttani on 09.12.2024 at 10.15am on the forenoon to show cause against the application failing which said application will be heard and determined as Ex-Parte.

J. SARAVANAN, M.A., B.L.,
Counsel for the Petitioner

ప్రభుత్వ భూమిని కాపాడండి : సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

చంద్రగిరి మండలం రంగంపేట పంచాయతీ పరిధిలో కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని, ఆక్రమించిన భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు ఎస్.జయచంద్ర, కె.సుమన్, చిన్నబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుపతి ఆర్‌డిఒకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. రంగంపేట పంచాయతీ నాగలపట్ల రెవెన్యూ లెక్క దాఖలా సర్వేనెంబర్ 80 లో 8.31 సెంట్లు ప్రభుత్వ భూమి ఉంది. దానిని కొంతమంది ఆక్రమించారని, అయినా ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప పట్టించుకున్న దాఖలా లేదని విమర్శించారు. అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, పేదల ఇంటి స్థలాలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

వెంకటాచలం వద్ద రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మించాలి : ఎంపి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వెంకటాచలం వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి ఎప్పటిలోపు నిర్మిస్తారో చెప్పాలని ఎంపి గురుమూర్తి ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో భాగంగా నెల్లూరు జిల్లా వెంకటాచలం వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు వచ్చాయా? ఎప్పటిలోపు పూర్తి చేస్తారో చెప్పాలని కోరారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందిస్తూ నెల్లూరు జిల్లా వెంకటాచలం సమీపంలో కిలోమీటరు 155/12-14 కిమీ వద్ద లెవెల్ క్రాసింగ్ 106కి బదులుగా రోడ్ అండర్ బ్రిడ్జి ఏర్పాటుకు సంబంధించి విజయవాడ నుండి గూడూరు స్టేషన్ వరకు 3వ లైన్ నిర్మాణం ప్రాజెక్ట్‌లో భాగంగా రోడ్ అండర్ బ్రిడ్జి మంజూరు చేయబడిందని తెలియజేసారు.

నాగిరెడ్డిపై ఎఫ్ఐఆర్ నమోదు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ రూ.80 కోట్ల రూపాయలు మోసం చేసిన నాగిరెడ్డి, నలుగురు సహచరులపై ఎఫ్ఐఆర్ నమోదైనట్లు శ్రేయ గ్రూప్ ఛైర్మన్ హేమంత్‌కుమార్ రాయ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వీరు ప్రణాళికాబద్ధంగా ఆర్థిక కుంభకోణం జరిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. శ్రేయ గ్రూప్ ఛైర్మన్ హేమంత్ కుమార్ రాయ్ వ్యక్తిగత ఖాతా నుంచి మోసపూరితంగా విత్‌డ్రా చేసినట్లు వెలుగులోకి వచ్చింది. శ్రేయా గ్రూప్ ఆఫ్ కంపెనీ నుంచి రూ. 80 కోట్ల మోసం చేసి బ్లాక్ మెయిల్ చేసినందుకు నాగి రెడ్డి, అతని నలుగురు సహచరులపై ఎఫ్ఐఆర్ నమోదైంది. నిందితుల్లో ముస్కాన్ గులిస్తాన్, బీరేందర్ దూబే, ఏకే తివారీ, బ్రజేష్ కుమార్ ఉన్నారు. నాగి రెడ్డి, అతని సహచరులు చేసిన ఆరోపణలను శ్రేయ గ్రూప్ గట్టిగా తిప్పి కొట్టినట్లు పేర్కొన్నారు.

ఎన్ని కేసులు పెట్టినా భయపడను : చెవిరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాజకీయ కక్షతో కూటమి ప్రభుత్వం తనపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేది లేదని, పారిపోనని, ధైర్యంగా ఎదుర్కొంటానని చంద్రగిరి మాజీ ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సోషల్ మీడియా వేదికగా వీడియో రిలీజ్ చేశారు. తాను పదేళ్లుగా చంద్రగిరి ఎంఎల్ఎగా ఉండటం వల్ల బాధ్యతగా స్పందించానని, అయితే కూటమి ప్రభుత్వం ఎన్ని సెక్షన్లు ఉండాలో అన్ని సెక్షన్లను తనపై కక్షపూరితంగా పెట్టిందని మండిపడ్డారు. జగనన్నతో నడిచేవారిపై కుట్రపూరితంగా తనపై 11 సెక్షన్లతో కేసులు పెట్టారన్నారు. దళిత ఆడబిడ్డకు అండగా నిలబెట్టినందుకు కేసులు పెడతారా? అని ప్రశ్నించారు.

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యతని 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు. స్థానిక కొత్తపేట జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజీలో బాల్య వివాహాల నిర్మూలనా చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కిశోర బాలికలు ఏకాగ్రతతో చదువులు కొనసాగించాలని సూచించారు.. ముఖ్యంగా ఫోన్లు కు అలవాటు పడకూడదని తెలిపారు. వన్ టౌన్ సీఐ గోపి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను నవంబరు 28 నుంచి డిసెంబరు 6వతేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టిటిడి ఈవో జె. శ్యామల రావు చెప్పారు. భుధవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. తిరుచానూరులో అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఈవో అధికారులతో కలిసి బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, టిటిడిలోని అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆలయ పరిసరాలలో చలువపందిళ్లు, రంగోళీలు, క్యూలైన్లు, బారికేడ్లు, అమ్మవారి ఆలయం, మాడ వీధుల్లో శోభాయమానంగా విద్యుత్ అలంకరణలు చేపట్టామన్నారు. బ్రహ్మోత్సవాలను భక్తులు వీక్షించేందుకు వీలుగా తిరుచానూరు పరిసర ప్రాంతాలతో పాటు, పద్మ పుష్కరిణికి నాలుగు వైపులా ఈసారి మొత్తం 20 ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశామన్నారు. పుష్కరిణిలో భక్తులు ప్రవేశించేందుకు, తిరిగి వెళ్లేందుకు వీలుగా గేట్లు, భక్తులకు అవసరమైన ప్రాంతాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు, సైన్ బోర్డులు, రేడియో అండ్ బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తామన్నారు. పంచమి తీర్థం సందర్భంగా డిసెంబరు 5వ తేదీ సాయంత్రం నుండి భక్తులు వేచి ఉండేందుకు తిరుచానూరు పరిసర ప్రాంతాలైన జడ్పీ హైస్కూల్, పూడి రోడ్డు, నవజీవన్, తిరుచానూరు గేటు వద్ద 4 హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు రోజుకు 10 వేల మందికి సాంప్రదాయ బద్ధంగా అన్నం, పప్పు, సాంబారు, రసం, స్వీట్ తో పాటు ఈ సారి అదనంగా కర్రీని అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. అమ్మవారి వాహన సేవలను ఎస్వీబీసీలో హెచ్‌డి క్వాలిటీతో ప్రత్యక్ష ప్రసారాలతో పాటు, ఎస్వీబీసీ ఆన్ లైన్ రేడియో, యూట్యూబ్ ద్వారా కూడా ప్రసారాలు అందిస్తామన్నారు. ఈవో వెంట జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, సిఇ సత్యనారాయణ, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, డెప్యూటీ ఈవో గోవింద రాజన్, విజివో సదాలక్ష్మీ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష కుంకుమార్చన సేవ

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం ఉదయం లక్ష కుంకుమార్చన సేవ వైభవంగా నిర్వహించారు. ఈ విశిష్టమైన సేవ ద్వారా అమ్మవారు ప్రసన్నమై ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా ఆశీర్వదిస్తారని అర్చకులు తెలిపారు. ఆలయంలోని శ్రీకష్ణ ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారిని ఆశీనులను చేసి ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అర్చకులు శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు లక్ష్మీ అష్టోత్తరం, లక్ష్మీ సహస్రనామాలను వల్లిస్తూ అమ్మవారిని కుంకుమతో అర్చన చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జేఈవో గౌతమి, ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, పాంచరాత్ర ఆగమసలహాదారు మణికంఠ భట్టర్, అర్చకులు బాబుస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో ఓవరాల్ ఛాంప్ గా తిరుపతి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరంలోని రాజీవ్ గాంధీ క్రీడా మైదానంలో మూడు రోజులు పాటు జరిగిన విద్యుత్ ఉద్యోగుల అథ్లెటిక్స్, టేబుల్ టెన్నిస్ రాష్ట్ర క్రీడా పోటీలు బుధవారంతో ముగిశాయి. అథ్లెటిక్స్ లో 100,400,800,1000 మీటర్ల పరుగు పందెం, రిలే, లాంగ్ జంప్, హై జంప్, త్రోబాల్, డిస్కస్ త్రో, టేబుల్ టెన్నిస్ లో సింగిల్స్, డబుల్స్ విభాగంలో క్రీడా పోటీలు జరిగాయి. అథ్లెటిక్స్ విభాగంలో ఓవరాల్ ఛాంప్ గా తిరుపతి జిల్లా, ద్వితీయ స్థానం విజయవాడ, మూడో స్థానం లో విజయనగరం జిల్లా నిలిచాయి. విజేతలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎపిఇపిడిసి ఎల్ ఆపరేషన్ సర్కిల్ డైరెక్టర్ రామచంద్ర ప్రసాద్, జనరల్ మేనేజర్ ఎస్.మాసిలామణి , విద్యుత్ శాఖ ఎస్ఇ ఎస్.లక్ష్మణరావు, ట్రాన్స్‌కో ఎస్ఇ బాలాజీ చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. వ్యక్తిగత పోటీల్లో మొదటి,ద్వితీయ స్థానాల్లో నిలిచిన అథ్లెటిక్స్, టేబుల్ టెన్నిస్ విజేతలకు స్థానిక క్షత్రియ కళ్యాణ మండపంలో జరిగింది. బహుమతులు అందజేశారు. డిసెంబర్ లో జరగనున్న జాతీయ అథ్లెటిక్స్, టేబుల్ టెన్నిస్ పోటీలకు రాష్ట్ర జట్టును ఎంపిక చేశారు. ఇదే స్ఫూర్తితో జాతీయ పోటీల్లో రాణించి రాష్ట్ర ఖ్యాతిని దేశ వ్యాప్తంగా ఇనుమడింప చేయాలని అతిథులు ఆశాభావం వ్యక్తంచేశారు. విద్యుత్ ఉద్యోగుల క్రీడా కార్యదర్శి పి.త్రినాథరావు, క్రీడాధికారి వడివేలు పాల్గొన్నారు. ఇటీవల జాతీయ స్థాయిలో ఆడిన క్రీడాకారులను ముఖ్య అతిథులు చేతులు మీదుగా సత్కరించారు.

ముగిసిన విద్యుత్ ఉద్యోగుల క్రీడా పోటీలు

ఎన్టీఆర్ నగర్లో నాటుబాంబు కలకలం

పెంపుడుకుక్క మృతితో స్థానికుల్లో ఆందోళన

ప్రజాశక్తి - సత్యవేడు

సత్యవేడు మండలం దాసు కుప్పం పంచాయతీ పరిధిలో ఆంధ్ర తమిళనాడు సరిహద్దులో ఉన్న ఎన్టీఆర్ నగర్లో బుధవారం నాటు బాంబు పేలి పెంపుడు కుక్క మరణించిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ... అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న వెంకటేష్ కు చెందిన పెంపుడు కుక్క నాటు బాంబును కొరకడంతో మూతి తల భాగం చెల్లా చెదురై అక్కడికక్కడే మరణించిందన్నారు. ఆశగా పెంచుకున్న తమ కుక్క మరణించడంతో వెంకటేష్ కుటుంబీకులు తీవ్రభావోద్వేగానికి గురయ్యారు. ఈ నివాస ప్రాంతానికి ఆనుకొని సాగు భూములు, అటవీ ప్రాంతం ఉండడంతో అటవీ జీవులు ఎక్కువగా సంచరిస్తూ కనబడతాయని, అక్రమంగా అటవి జీవులను వేటాడి సొమ్ము చేసుకునే కొందరు వేటగాళ్ళు దీనిని గమనించి రాత్రి సమయాల్లో అడవి పందులను వేటాడే క్రమంలో నాటు బాంబులను ఈ ప్రాంతంలో ఎక్కడపడితే అక్కడ విడిచి వెళ్లడం వల్ల మర్నాడు ఆ ప్రాంతంలో సంచరిస్తున్న కుక్క నాటు బాంబును కొరకడంతో బాంబు పేలి కుక్క మరణించిందన్నారు. ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో సుమారు 20 కుటుంబాలు నివాసముంటున్నాయి. వీళ్ళ నివాస ప్రాంతానికి ఆనుకొని ఉన్న సాగు భూములలో దిన వ్యవసాయ పనుల కోసం అనుదినం సంచరిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో అదే ప్రాంతంలో నాటు బాంబు పేలి కుక్క మరణించడంతో మరికొన్ని నాటు బాంబులు ఉండి తమకు ప్రాణహాని కలుగుతుందన్న సందేహంతో ఆ ప్రాంతంలో స్థానిక రైతులు,వ్యవసాయ కూలీలు వ్యవసాయ సంబంధిత పనులు చేసుకోవడం మాని భయాందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలను చేపట్టే వేటగాళ్లను పిలిచి జనసంచారం ఉండే ప్రాంతంలో నాటుబాంబులు పెట్టొద్దని మందలించినప్పటికీ వారు తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. దీనిపై అటవీశాఖ అధికారులు స్పందించి నివాసముంటున్న ప్రాంతంలో నాటు బాంబులతో వేటాడుతున్న వారిపై నిఘా ఉంచి వారిపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎన్టీఆర్ నగర్ గ్రామస్తులు వాపోతున్నారు

కార్యకర్తలకు షర్మిల దిశానిర్దేశం

– సిడబ్ల్యూసి శాశ్వత ఆహ్వానితులు, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ డిపార్ట్మెంట్ల కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ కొప్పుల రాజు తిరుపతిలో చేపట్టవలసిన కార్యక్రమాలపై నాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి వైస్ ప్రెసిడెంట్ కొరివి వినయ్ కుమార్, పిసిసి ప్రధాన కార్యదర్శి రాజీవ్ రతన్, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

విజయవాడలో ఏ కన్వెన్షన్ హాలులో బుధవారం పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి నాయకత్వంలో డిసిసిలు, సిటీ ప్రెసిడెంట్లు, కొత్తగా నియమించిన నియోజకవర్గ కోఆర్డినేటర్లకు పార్టీ వ్యవహారాలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఏఐసిసి

రేపు ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ బిజినెస్ ఎక్స్ పో: కెవి.చౌదరి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఈనెల 29 నుండి ఒకటో తేదీ వరకు ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో విజయవాడలో బిజినెస్ ఎక్స్ పో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాయలసీమ జోన్ ఛైర్మన్ కె.వి.చౌదరి ప్రకటించారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలి రోజు ఈ ఎక్స్ పో కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారన్నారు. ముగింపు కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హాజరవుతారన్నారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో ఈ బిజినెస్ ఎక్స్ పోకు హాజరవుతారని, మూడు రోజులపాటు నిర్వహించే బిజినెస్ ఎక్స్ పో లో సుమారు 20వేల మంది పైగా హాజరవుతారని అంచనా వేశామన్నారు. ఇప్పటికే అన్ని స్టాల్స్ నిర్వహణకు బుకింగ్స్ పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా లక్కీ డిప్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు.

మహిళల ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఐ డబల్యూఎన్ ఏపీ హెల్త్, వెల్నెస్ పాలసీ అడ్వకేసి, అండర్ స్టాండింగ్ మెంటు రేషన్ ఎ టాక్ టు హెల్తి పిరియడ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమరా హాస్పిటల్ ఎండి రమాదేవి గౌరినేని, గైనకాలజిస్టులు విజయనిర్మల, అనుపమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాదముని రెడ్డి కుటుంబంలో మహిళలకు ఆరోగ్యం ఎంత అవసరమో వివరించారు, సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ పై డాక్టర్ రమాదేవి గౌరినేని విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రమ్య, మహిళా విభాగాధిపతులు హరిత, పుష్పలత, రూపాదేవి, మొదటి సంవత్సరం అసోసియేట్ డీన్ కష్ణవేణి, కళాశాల విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.